తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 68 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ గురువారం 10 -10-2024 వెల: 5/రూ -


# వ్యాపార దిగ్గజం.. ‘రతన్ టాటా’ అస్తమయం


## ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

**దేశ పారిశ్రామిక రంగానికి దశ దిశ చూపిన ధీశాలి**

**ఆదాయంలో 65 శాతం దాతృత్వానికే..**

**కరోనాపై పోరుకు రూ.1,500 కోట్లు విరాళమిచ్చిన వితరణశీలి**

**అనితర సాధ్యుడు**



ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని ‘నానో’ తెచ్చిన టాటా.. గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు. రతన్ టాటా లేరన్నది నేను అంగీకరించలేక పోతున్నా.

2లో



## మరో నాలుగేళ్లు ఫోర్టిఫైడ్ రైస్

**2028 వరకు వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఉచిత సరఫరా**

**ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్**

2లో

## హరియాణాలో కాంగ్రెస్ ఓటమిపై ఇండియా కూటమి పార్టీల విమర్శలు

**విజయాన్ని అపజయంగా ఎలా**

**మల్చుకోవచ్చో కాంగ్రెస్‌ను చూసి నేర్చుకోవాలి**

**అతివిశ్వాసం, వర్గపోరు ఓడించింది: శివసేన**

**అహంకారంతోనే ఓటమి: తృణమూల్**





## విద్వేషాల ఫ్యాక్టరీ కాంగ్రెస్

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం**

**కుల, మత రాజకీయాలు చేస్తోంది**

**కాంగ్రెస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

నాగపూర్: దేశంలో కాంగ్రెస్‌తోపాటు అర్బన్ నక్సలైట్ల విద్వేషపూరిత కుట్రలను ప్రజలు ఎంతమాత్రం సహించడం లేదని, హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అందుకు ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కుట్రలకు బలి కావాలని ప్రజలు కోరుకోవడం లేదన్నారు. హరియాణాలో బీజేపీ విజయం దేశ ప్రజల మూడ్‌ను ప్రతిబింబిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ బాధ్యత లేని పార్టీ, అది విద్వేషాలను వ్యాప్తి చేసే ఫ్యాక్టరీ అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హిందువుల మధ్య విభజన తీసుకురావాలన్నదే కాంగ్రెస్ ప్రయత్నమని ఆరోపించారు. దేశంలో భిన్నవర్గాల మధ్య చిచ్చు పెడుతోందని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ బుధవారం మహారాష్ట్రలో రూ.7,600 కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

2లో

# 2019లో రాష్ట్రంలో వైసీపీ ఎలా గెలిచింది?



**ఈవీఎంలపై మాట్లాడటానికి సిగ్గుండాలి**

**వాళ్లూ ఈవీఎంల మాయతోనే గెలిచారా?**

**వరదల కారకులే చెత్త ప్రచారాలు చేస్తున్నారు**

**విశాఖ ప్లాంట్ కోసం ‘ఉక్కు’ ప్రయత్నాలు**

**కేంద్ర సాయం అందకపోతే ప్రైవేటుకు వెళ్లేదే**

**నిలబెట్టేందుకు కేంద్రంతో మాట్లాడుతున్నా**

**20 వేల ఎకరాల ఉప్పు భూములు రాష్ట్రానికి**

**బీపీసీఎల్ రిఫైనరీ రాష్ట్రానికి వస్తోంది**

**అధికారులు లేకే సర్దుకుపోతున్నాం**

**కక్ష తీర్చుకోవడం నా పంథా కాదు**

అమరావతి: ప్రైవేటుపరం కాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నడవాలన్నది తమ ప్రయత్నమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కేంద్రం ఇటీవల సకాలంలో రూ. పదకొండు వందల కోట్లు ఇవ్వకపోతే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఈపాటికి అమ్మకానికి వెళ్లేదన్నారు. బుధవారం సాయంత్రం ఆయన తన నివాసంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. “నేను నిన్న(మంగళవారం) కూడా కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిసి మాట్లాడాను. ఉక్కు పరిశ్రమ సెంటిమెంట్‌ను చెప్పాను. దాని కాళ్లపై అది ఎలా నిలబడాలనేదానిపై చర్చించాం. కానీ దానికి స్పష్టమైన సమాధానం లభించలేదు.

2లో



# మీది రెడ్ బుక్.. మాది గుడ్ బుక్

**వివక్ష, పక్షపాత, కక్ష పూరిత పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం**

**వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ నేతల సమావేశంలో వైఎస్ జగన్**

**రెడ్‌బుక్ పెద్ద విషయమా? మేమైతే గుడ్ బుక్ రాస్తున్నాం**

**ఇక్కట్లు పడుతున్న పార్టీ శ్రేణులకు అండగా ఉంటాం.. మేలు చేసిన వారికి అధికారంలోకి రాగానే మంచి చేస్తాం**

**పథకాల అమలు లేదు.. మహిళలకు భద్రతా లేదు**

2లో

# కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు



# తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దేది మీరే..

**డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ సభలో సీఎం రేవంత్**


**ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు**

**ఇకపై సర్కారీ బడులంటే గర్వపడేలా వ్యవస్థల్ని నిర్మిస్తున్నాం**

**ప్రజలు గతంలో రెండుసార్లు కోరి కొరివిదెయ్యాన్ని తెచ్చుకున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్య**

**ప్రభుత్వాన్ని పడగొడతామని బిల్లారంగాలు రంకెలేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్‌లపై ధ్వజం**

**నక్కద్రాక్షపళ్లకు ఆశపడ్డట్టే వాళ్లకు మళ్లీ అధికారం రాదని జోస్యం**



హైదరాబాద్: ‘మీరే మా ప్రతినిధులు. మా వారధులు. మేము ఏ నిర్ణయం తీసుకున్నా కింది స్థాయికి తీసుకెళ్లాల్సింది మీరే. ప్రభుత్వం ఎన్ని పాలసీలు చేసినా పిల్లలు వచ్చేది మీ దగ్గరికే. మేము ఎన్ని చేసినా అమలు చేయాల్సిన పిల్లర్స్ మీరే. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దేది మీరే. తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి మీరే బాధ్యులు. మీ సమస్యల్ని పరిష్కరించే బాధ్యత నాది. భావితరాలను నిర్మించే బాధ్యత మీది’అని డీఎస్సీ%-%24లో ఎంపికైన ఉపాధ్యాయులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

2లో

# తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దేది మీరే..

(మొదటి పేజీ తరువాయి)

ఎంపికైన 10,006 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడానికి ప్రభుత్వం బుధవారం ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింఘ్వీ, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో కొందరు అభ్యర్థులకు సీఎం, మంత్రులు నియామక పత్రాలు అందజేశారు. అంతకుముందు సీఎం మాట్లాడుతూ భవిష్యత్తు తెలంగాణ తరాలను నిర్మించడానికి సంపూర్ణ కృషి చేయాలని సభకు హాజరైన వేల మంది ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కేసీఆర్ కొడుకు, అల్లుడు, బిడ్డకు ఉద్యోగాలిస్తే కాదు.. వేలాది, లక్షాలాది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చిన నాడే తెలంగాణ పండుగ చేసుకుంటుందని చప్పట్లతో ఆయనకు తెలియజేయాలని వ్యాఖ్యానించారు. 'ప్రభుత్వ బడులకు పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి కూలీ అయినా సరే వారి పిల్లలను కాన్వెంట్, ప్రైవేటు స్కూళ్లకు పంపాలనుకుంటున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో కలిపి 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులుంటే... కేవలం 10 వేల ప్రైవేటు పాఠశాలల్లో ఏకంగా 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు బడుల్లో మీకంటే గొప్పగా చదువుకున్న వాళ్లు, అనుభవం ఉన్న వాళ్లు ఉన్నారా? దీనికి కారణం ఏమిటో మీరు ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్నట్లు విద్యార్థులు గర్వంగా చెప్పుకొనేలా వ్యవస్థలను నిర్మిస్తున్నాం. వచ్చే 100 ఏళ్లకు అవసరమైన విద్యా విధానాన్ని రూపొందించడానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళితో విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్‌తోపాటు అటెండర్లను పెట్టాం. ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్, మంచినీరు, క్లాస్‌రూమ్స్‌ను తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నాం'అని సీఎం రేవంత్ అన్నారు. అలాగే వెయ్యి రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లుగా తీర్చిదిద్దనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ. 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తామని.. తొలి విడతగా 25 నియోజకవర్గాల్లో నిర్మాణ పనులను ఈ నెల 11న ప్రారంభిస్తున్నట్లు సీఎం వివరించారు. 'తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించి ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, సీఎంలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉంది. నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే సీఎం అయ్యా. ఉపముఖ్యమంత్రి భట్టితోపాటు కేశవరావు, కోదండరాం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారు. అబ్దుల్ కాలం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే గొప్ప శాస్త్రవేత్త కావడంతోపాటు రాష్ట్రపతి అయ్యారు'అని సీఎం రేవంత్ గుర్తుచేశారు. రాష్ట్రంలోని ఐటీఐలను టాటా గ్రూపు భాగస్వామ్యంతో 75 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రూ. 15 వేలకే ఉద్యోగం చేయడానికి ఇంజనీర్లు వస్తున్నారని... కానీ నైపుణ్యంగల మేస్త్రీ నెలకు రూ. 60 వేలిచ్చినా దొరకడం లేదని సీఎం అన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించి ఏటా 20 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు కోర్సు చివరి ఏడాదిన్నరలో ప్రాక్టికల్స్ శిక్షణ, ఇంటర్న్‌షిప్ ఇప్పించనున్నట్లు చెప్పారు.

# 2019లో రాష్ట్రంలో వైసీపీ ఎలా గెలిచింది?

(మొదటి పేజీ తరువాయి)

పాలనా వైఫల్యా లు, సరైన యాజమాన్య పద్ధతు లు అవలంబించకపోవడం దెబ్బ తీశాయి. గత ఐదేళ్లు దాని గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. ఇప్పుడు దానిని పునరుద్ధరించడానికి ఎంత డబ్బు కావాలి...ఏం చేయాలన్నదానిని చర్చిస్తున్నాం. రెండు కమిటీలు పరిశీలన చేస్తున్నాయి. ప్రాక్టికల్‌గా ఏది సాధ్యమో చూసుకోవాలి. మేం శక్తివంచన లేకుండా చేస్తున్నాం. నిపుణులు దీనిపై సలహాలు ఇవ్వాలి' అన్నారు. ఏపీ, హరియాణా ఎన్నికల్లో ఈవీఎంల మాయతో గెలిచారని కొందరు వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల ను మీడియా ప్రతినిధులు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు. "2019లో వైసీపీ ఎలా గెలిచింది? వాళ్లూ ఈవీఎంల మాయతోనే గెలిచారా?" అని ప్రశ్నించా రు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలకు ఏర్పాట్లు గతంలో ఎన్నడూ లేనంత బా గా జరిగాయని తెలిపారు. ప్రజలు ఆనందంతో ఉంటే(వైసీపీ నేతలను ఉద్దేశించి) వీళ్లు భరించలేకపోతున్నారన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. 20 వేల ఎకరాల ఉప్పు భూములు రాష్ట్రానికి అప్పగించడానికి కేంద్రం అంగీకరించింది. రిజిస్ట్రేషన్ చార్జీ ల్లో సగం రాయితీతో వీటిని అప్పగిస్తారు. దీనిపై ఒక టాస్క్‌ఫోర్స్ వేసి పనిచేస్తాం. రూ.60వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే బీపీసీఎల్ రిఫైనరీ రాష్ట్రానికి దక్కనుంది. బీపీసీఎల్ చైర్మన్ ఈ రోజు(బుధవారం) రాష్ట్రానికి వస్తున్నారు. మేం వాళ్లకు నాలుగు ప్రదేశాలు మూలపాడు,మచిలీపట్నం,రామాయపట్నం,కృష్ణపట్నం సూచించాం. వాటిలో ఎక్కడ పెట్టాలో వాళ్లు నిర్ణయించుకొంటారు. ఇది రాష్ట్రానికి వచ్చేలా చూస్తున్నాం. దేశవ్యాప్తంగా పెట్టబోయే 12 ఫోరెన్సిక్ యూనివర్సిటీల్లో ఒకదానిని అమరావతిలో పెట్టడానికి కేంద్రం అంగీకరించింది. గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సాయంపైనా సానుకూలంగా స్పందించింది. ఒక్క మన రాష్ట్రంలోనే రూ.75 వేల కోట్ల పనులు మంజూరయ్యాయి. విజయవాడ-హైదరాబాద్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారిని 8 వరుసలతో కొత్త రహదారిని ప్రతిపాదించారు. బెంగళూరు-చెన్నై మధ్య ఇటువంటి రహదారిని నిర్మిస్తున్నారు

# విద్వేషాల ఫ్యాక్టరీ కాంగ్రెస్

10 నూతన మెడికల్ కాలేజీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహారాష్ట్రలో విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమి అధికారం కోసం రాష్ట్రాన్ని బలహీనపర్చాలని చూస్తోందని విమర్శించారు. బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన అధికార మహాయుతి కూటమి రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, ఇలాంటి పరిణామం గతంలో ఎన్నడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కేవలం అవినీతి అక్రమాల్లోనే వేగం కనిపించిందని ఎద్దేవా చేశారు విభజన రాజకీయాలు చేస్తూ స్వలాభం కోసం ఓటర్లను తప్పుదోవ పటిస్తున్న కాంగ్రెస్ పట్ల దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ముస్లిం వర్గంలో భయోత్పాతం సృష్టించి, వారిని ఓటుబ్యాంక్‌గా మార్చుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం హిందువులను విభజించడమే లక్ష్యంగా కుల రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. హరియాణాలో చరిత్రాత్మక విజయం సాధించామని, మహారాష్ట్రలోనూ అంతకంటే పెద్ద విజయం సాధించబోతున్నామని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ముస్లిం వర్గంలోనూ ఎన్నో కులాలు ఉన్నాయని ఇప్పటిదాకా ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా చెప్పలేదని ప్రధానమంత్రి మండిపడ్డారు. ముస్లిం కులాల ప్రస్తావన వచ్చినప్పుడల్లా కాంగ్రెస్ నేతలు నోటికి తాళం వేసుకుంటున్నారని విమర్శించారు. హిందువుల విషయంలో మాత్రం కులం కోణంలో మాట్లాడుతుంటారని ధ్వజమెత్తారు. హిందువుల్లో ఒక కులంపైకి మరో కులాన్ని ఉసిగొల్పడమే కాంగ్రెస్ విధానమని ఆక్షేపించారు. హిందువులు ఎంతగా చీలిపోతే రాజకీయంగా అంత లాభమని ఆ పార్టీ భావిస్తోందన్నారు.

# కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: "సంక్షేమ పథకాల్లో ప్రజల నుంచి కమీషన్లు రావనే ఉద్దేశంతోనే వాటి అమలును పక్కనపెట్టి మూసీ ప్రాజెక్టు పేరిట రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. మూసీ ప్రాజెక్టును అడ్డుపెట్టుకుని రూ.లక్ష కోట్లు మింగొచ్చని.. రాహుల్‌గాంధీ, వాళ్ల బావ వాద్రాకు కోట్ల రూపాయలు దోచిపెట్టొచ్చని రేవంత్ భావిస్తున్నారు.."అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి విధానాలను ప్రజలు గల్లా పట్టి అడిగేంత వరకు ఈ మోసం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలావుద్దీన్ పటేల్ తన అనుచరులతో కలసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలను పక్కనపెట్టి.. సమస్యలు వస్తే కలెక్టర్ల వద్దకు వెళ్లాలని సీఎం అంటున్నారు. కానీ మనం తప్పుడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ తరహాలో గ్యారంటీల పేరిట మోసం చేయాలని చూసిన కాంగ్రెస్‌కు హరియాణా ఓటర్లు సరైన బుద్ధిచెప్పారు. తలవంచకుండా పోరాడాం: ప్రధాని మోదీ మమ్మల్ని బెదిరించాలని చూసి, మా చెల్లెలిని జైల్లో పెట్టారు. అయినా తలవంచకుండా మోదీతో పోరాటం చేశాం. అదే పోరాట స్ఫూర్తితో సెక్యులర్ విధానాలను కొనసాగిస్తూ మనిషిని మనిషిగా చూసే రాజకీయాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. పేదలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చి%శీ%ది. ఈ పది నెలల్లోనే అన్నివర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. కేసీఆర్ అధికారంలో లేరనే బాధ రాష్ట్రంలో ప్రతీ పౌరుడిలోనూ కనిపిస్తోంది. పేదల కోసం పాటుపడిన కేసీఆర్, బీఆర్ఎస్ ఉన్నంత వరకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. కేసీఆర్ అధికారంలో లేకపోవడంతో పండుగ కళ తప్పింది. బుల్డోజర్ రాజ్‌తో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్‌లో తహసీల్దార్‌పై జరిగిన దాడి ఘటన రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోంది. రూ.2 లక్షలు రుణమాఫీ, 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు రూ.2,500,వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం వంటి హామీలు అటకెక్కాయి. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అక్రమంగా భూములు లాక్కుంటున్నారు. దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేయడం సరికాదు. సీఎం రేవంత్ గత ప్రభుత్వమిచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటున్నారు.

# మరో నాలుగేళ్లు ఫోర్టిఫైడ్ రైస్

## 2028 వరకు వివిధ పథకాల ద్వారా ప్రజలకు ఉచిత సరఫరా

### ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా మరో నాలుగేళ్ల పాటు ఉచిత ఫోర్టిఫైడ్ రైస్ అందించనున్నారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల ద్వారా 2028 డిసెంబర్ వరకు ఉచిత ఫోర్టిఫైడ్ రైస్ సరఫరా కొనసాగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది. సూక్ష్మపోషకాలైన ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12లను బియ్యానికి జోడిస్తారు. దీన్నే ఫోర్టిఫైడ్ రైస్‌గా పిలుస్తారు. 2024 జూలై నుంచి 2028 డిసెంబర్ వరకు ఈ కార్యక్రమం అమలు కోసం రూ.17,082 కోట్లు ఖర్చు చేయనున్నారు. బుధవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఫోర్టిఫైడ్ రైస్ ఉచిత సరఫరాను కొనసాగించడంతో పాటు పలు అంశాలకు ఆమోదముద్ర వేశారు. గుజరాత్‌లో ని లోథాల్‌లో జాతీ య మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ (ఎన్ఎంహెచ్‌సీ)ని ఏర్పాటు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్ఎంహెచ్‌సీ అభివృద్ధిలో 22 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్రం తెలిపింది. 'ఫేజ్ 1ఎ'లో జాతీయ మారిటైమ్ హెరిటేజ్ మ్యూజియం, ఆరు గ్యాలరీలు ఉంటాయని వివరించింది. భారత నావికాదళం, తీరప్రాంత రక్షకదళం గ్యాలరీలు ఉంటాయని, దేశంలోనే అతిపెద్దవిగా ఇవి నిలుస్తాయని తెలిపింది.

# హరియాణాలో కాంగ్రెస్ ఓటమిపై ఇండియా కూటమి పార్టీల విమర్శలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9: హరియాణాలో గెలుస్తుందనుకున్న కాంగ్రెస్ ఓడిపోవటం ఆ పార్టీ స్వయంకృతమని ఇండియా కూటమి పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాయి. మిత్రపక్షాలతో పొత్తు పెట్టుకొని ఉంటే గెలుపు సాధ్యమయ్యేదని పేర్కొన్నాయి. శివసేన (యూబీటీ) స్పందిస్తూ.. విజయాన్ని అపజయంగా ఎలా మల్చుకోవచ్చో కాంగ్రెసను చూసి నేర్చుకోవాలని ఎద్దేవా చేసింది. చేతికందివచ్చిన విజయాన్ని చేజేతులా దూరం చేసుకుందని దుయ్యబట్టింది. ఈ మేరకు పార్టీ అధికార పత్రిక సామనాలో బుధవారం సంపాదకీయంలో తీవ్ర విమర్శలు చేసింది. 'హరియాణాలో కాంగ్రెస్ అపజయానికి కారణం ఆ పార్టీ ప్రదర్శించిన అతివిశ్వాసం. రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక వాతావరణం ఏ స్థాయిలో ఉందంటే.. పలు గ్రామాల్లోకి ఆ పార్టీకి చెందిన అభ్యర్థులు, మంత్రులు వెళ్లటానికి కూడా సాహసించలేదు. స్థానికులు వారు రాకుండా అడ్డుకున్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదు. ఇటువంటి సానుకూల పరిస్థితి ఉన్నా కూడా కాంగ్రెస్ విజయం సాధించలేకపోయింది' అని పేర్కొంది. హరియాణా కాంగ్రెసలో ఉన్న వర్గపోరు కూడా ఆ పార్టీ కొంపముంచిందని తెలిపింది. కీలకనేతగా ఉన్న కుమారి షెల్జాను భూపీందర్‌సింగ్ హుడా, ఆయన అనుచరులు బహిరంగంగా అవమానిస్తున్నా కూడా పార్టీ అధిష్ఠానం అడ్డుకోలేదని వెల్లడించింది. ఇతర కాంగ్రెస్ నేతలతో హుడా సహాయనిరాకరణ, అభ్యర్థులను తన ఇష్టానుసారం ఎంపిక చేయటం కాంగ్రెస్ ఓటమికి ప్రధాన కారణాలని తెలిపింది. కాంగ్రెసలో ఎప్పుడూ ఇలాగే ఉంటుందని పేర్కొంటూ గత ఏడాది జరిగిన ఛత్తీసగఢ్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను సామనా ప్రస్తావించింది. ఆ రాష్ట్రాల్లో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదని, కానీ, ముఠా రాజకీయాల కారణంగా కాంగ్రెస్ విజయాన్ని జారవిడుచుకుందని విశ్లేషించింది. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్‌రౌత్ కూడా హరియాణా ఫలితంపై స్పందిస్తూ.. ఇండియా కూటమి పార్టీలైన ఎస్పీ, ఆప్‌లతోపాటు ఇతర చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకొని ఉంటే కాంగ్రెస్ గెలిచి ఉండేదన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలనుకుంటే ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రకటించాలని, అప్పుడు ఇండియా కూటమి పార్టీలు కూడా తమ రాష్ట్రాల్లో తమవైన వ్యూహాలను సిద్ధం చేసుకుంటాయన్నారు. బీజేపీ బాగా పోరాడిందని, ఓడిపోయే యుద్ధాన్ని కూడా గెల్చుకుందని అభినందనలు తెలిపారు. ఏ ఎన్నికనూ తేలిగ్గా తీసుకోవద్దని, ప్రతి నియోజకవర్గంలోనూ విజయం కోసం శాయశక్తులా పోరాడాలని.. హరియాణా ఎన్నికల పలితం నేర్పే పాఠం ఇదేనని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు.

# వ్యాపార దిగ్గజం.. 'రతన్ టాటా' అస్తమయం

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముందడుగులో ఉంది. మనం ఈ స్థానంలో ఉండటానికి రతన్ జీవితం, పని తీరుతో చాలా సంబంధం కలిగి ఉంది. ఈ సమయంలో అతని మార్గదర్శకత్వం అమూల్యం. మన ఆర్థిక సంపద, విజయాలకు ఆయన సేవలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. లెజెండ్స్‌కి మరణం లేదు.ముంబై: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని 'నానో' తెచ్చిన టాటా గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. రతన్ టాటా మృతిని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. ఆయన తనకు గొప్ప మిత్రుడు, గురువు, మార్గదర్శకుడు అని చెప్పారు. రతన్ టాటా మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించారు. ఆయనొక విజనరీ బిజినెస్ లీడర్, అసాధారణమైన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు సుస్థిరమైన నాయకత్వాన్ని అందించారని చెప్పారు. మెరుగైన సమాజం కోసం కృషి చేశారని, ఎన్నో సేవా కార్యక్రమాలకు చేయూత అందించారని గుర్తుచేశారు. విద్యా, వైద్యం, పారిశుధ్యం, జంతు సంరక్షణ తదితర రంగాల్లో విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. విశిష్టమైన వ్యక్తిత్వంతో ఎంతోమందికి ఆప్తుడైన రతన్ టాటా దూరం కావడం చాలా బాధాకరమని ఉద్ఘాటించారు. రతన్ టాటా కుటుంబానికి ప్రధాని మోదీ సానుభూతి ప్రకటించారు. రతన్ టాటా ఒక టైటాన్' అని ప్రశంసిస్తూ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా 'ఎక్స్'లో పోస్టు చేశారు. రతన్ టాటా ఇక లేరు అనే నిజాన్ని తాను అంగీకరించలేకపోతున్నానని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు. రతన్ టాటా 1937 డిసెంబర్ 28న ముంబైలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు నావల్ టాటా, సూనూ టాటా. ముంబై, సిమ్లాలో విద్యాభ్యాసం చేశారు. అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చదివారు. అవివాహితుడైన రతన్ టాటా 1962లో టాటా సన్స్‌లో చేరారు. 1991 నుంచి 2012 దాకా, తర్వాత 2016 నుంచి 2017 టాటా సంస్థ చైర్మన్‌గా సేవలందించారు. పారిశ్రామిక రంగానికి అందించిన సేవలకు గాను రతన్ టాటాను భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. రతన్ టాటా వితరణశీలిగా పేరుగాంచారు.

# మీది రెడ్ బుక్.. మాది గుడ్ బుక్

అమరావతి: 'రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ అంటూ ఎప్పుడూ లేని దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది. వివక్ష, పక్షపాత, కక్ష పూరిత పాలన సాగిస్తోంది. రెడ్‌బుక్ అనేది పెద్ద విషయమా? మేమైతే గుడ్‌బుక్ రాసుకోవడం మొదలు పెట్టాం. పార్టీకి మంచి చేసిన వారిని, కష్టపడే వారి పేర్లన్నీ రాసుకుంటున్నాం. వారందరికీ తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయి' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలేనని.. ఆ మోసం వల్ల ప్రజల కోపం నుంచి పుట్టే ఓటు చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా రాని పరిస్థితి తెస్తుందన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై వారికి దిశా నిర్దేశం చేశారు. 'మంగళగిరి నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. మితిమీరిన అధికార దుర్వినియోగంతో మన కార్యకర్తలకు నష్టం చేస్తున్నప్పుడు కచ్చితంగా భరోసా ఇవ్వాలి. వారికి పార్టీ తోడుగా ఉంటుందనే విశ్వాసం కల్పించాలి. ఆ ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేశాం. పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాం. అన్నింటినీ తట్టుకుని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారని భావించి వేమారెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించాం. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఎలా పాలన సాగిస్తుందో మీ అందరికీ తెలుసు. నాలుగు నెలలుగా రాష్ట్రంలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారం లేనప్పుడే మనిషి వ్యక్తిత్వం బయటకు వస్తుంది. చీకటి తర్వాత కచ్చితంగా వెలుతురు వస్తుంది' అని చెప్పారు. వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. 2019 నుంచి 2024 వరకు ప్రతి ఇంటికీ మనం మంచి చేశాం. ఆ మంచి ప్రతి ఇంట్లోనూ బతికే ఉంది. అందుకే ప్రతి ఇంటికీ మనం గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం. రాష్ట్రంలో ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా పాలన చేస్తూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం. గతంలో మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు పెద్ద డాక్యుమెంట్ తయారు చేసి, ఎన్నికలవ్వగానే చెత్తబుట్టలో వేసే సంప్రదాయం. కానీ మొట్టమొదటిసారిగా మేనిఫెస్టో అన్నదానికి అర్థం తీసుకొచ్చిన పాలన మాత్రం కేవలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి అందులో ఇచ్చిన ప్రతి హామీని.. గతంలో రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా, చూడని విధంగా బడ్జెట్‌తో పాటు సంక్షేమ క్యాలెండర్ కూడా విడుదల చేశాం. ఏ నెలలో ఏ పథకం వస్తుందో ముందుగానే చెప్పి.. ఆ ప్రకారం ప్రతి నెలలో క్రమం తప్పకుండా బటన్ నొక్కి పథకాలు అమలు చేశాం. ఇది కేవలం ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలోనే జరిగింది. గతంలో రాష్ట్రంలోనే కాదు.. బహుశా దేశంలోనే ఈ తరహాలో క్యాలెండర్ ద్వారా పథకాలు అమలు చేసిన చరిత్ర లేదు. స్కూళ్లు, ఆస్పత్రులను సమూలంగా మార్చాం. మంచి వైద్యాన్ని గ్రామాలకే తీసుకువచ్చాం.






# గిద్దలూరు పట్టణంలో టిడిపి నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే

## ముత్తుమూల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గిద్దలూరు అక్టోబర్ 9 (డైలీ రిపోర్ట్):** గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదినం సంధర్భంగా బుధవారం నాడు గిద్దలూరు పట్టణ కేంద్రంలో టిడిపి శ్రేణులు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గిద్దలూరు అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి వారి అభిమానాన్ని చాటుకున్నరు. ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ మాట్లాడుతూ ...ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వలసాని వెంకటేశ్వర్లు ,గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పందు ,పెసల రమంజి ,పాల్ల శివ , శ్రీను , పిక్కిలి శ్రీను ,సుబ్బారాయుడు, ప్రభాకర్ , మౌలానా ,యకంటి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణ లో దర్శనమిచ్చిన అమ్మ వారు

**అక్టోబర్ 09 (డైలీ రిపోర్ట్):** దేవి నావరాత్రి ఉత్సవల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి ఆలయంలో ప్రతి రోజు వివిధ రూపల అలంకరణ లో దర్శనం ఇస్తున్న దేవి మాత నేడు శ్రీ సరస్వతి దేవి అలంకరణ రూపంలో అలంకరణ చేసి న శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిని భక్తులు దర్శించు కున్నారు నేడు అమ్మవారు సరస్వతి రూపంలో దర్శనం ఇవ్వడం తో సంగారెడ్డి పట్టణంలో పరిసరాల నుండి ప్రముఖులు,భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు, మహిళా భక్తులు, అమ్మవారికి నూతన వస్త్రాలు, ఒడి బియ్యం, నైవేద్యలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి ఆలయంలో ప్రతి నిత్యం తెల్లవారు జామున నుండి అమ్మ వారికీ వేద మంత్రాలతో అభిషేకం అలంకరణ లు పూజ కార్యక్రమలు హారతిలు సాయంత్రం లలిత సహస్రణామాల, అస్తోత్తరాల పఠనమ్ ఆలయ అర్చకులు మీనా నాథ్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. నైవేద్య ప్రసాదాలు ఆలయ ధర్మ కర్తలు కోడిదే లింగమ్మ యాదగిరి సమర్పిస్తున్నారు.



# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని కలిసిన శంకరపల్లి మండలం బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య



శంకర్పల్లి అక్టోబర్ 09 (డైలీ రిపోర్ట్): హరియన రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి , హనుమాన్ దీక్ష చేపట్టిన , శ్రీ బండి సంజయ్ కుమార్ ని, శంకర్పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య కలిసి ఘనంగా సన్మానించాడు. అతను మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మూడవసారి అధికారాన్ని చేపట్టినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మూడవసారి అధికారాన్ని చేపట్టిన ఐదవ రాష్ట్రంగా హర్యానా గుర్తింపు పొందినదని పేర్కొన్నాడు. మధ్యప్రదేశ్, గుజరాత్, చతిస్గడ్, గోవా సరసన హర్యానా చేరిందని కొనియాడాడు. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా బిజెపి అధికారాన్ని, అన్ని రాష్ట్రాలలో చేపడుతుందని పేర్కొన్నాడు. దేశ అభివృద్ధి తమ ధ్యేయం అని ముందుకు నడిపించేది బిజెపి పార్టీ అని తెలిపారు. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్లో బిజెపి చాలా పుంజుకున్నదని తెలిపాడు. 370 ఆర్టికల్, జమ్ము కాశ్మీర్ కి ప్రత్యేక రాష్ట్ర హెూదా ఇవ్వడం జరిగిందని కొనియాడాడు. కాశ్మీర్ పండిట్లకు తిరిగి స్థిర నివాసం ఏర్పరిచి పునర్జీవం కల్పించారని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా కొనసాగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితిలో భారతదేశం ఒక శాశ్వత సభ్య దేశంగా చేరడం శుభసూచికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండమీది వెంకటయ్య, టిఎన్జీవోఎస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మలతో వస్తున్న ఆడపడుచులకు పూలతో ఘన స్వాగతం

**కంది డైలీ రిపోర్ట్ అక్టోబర్ 09:** సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో బతుకమ్మ పండగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవ భారతి ఆధ్వర్యంలో బతుకమ్మలతో వస్తున్న గ్రామ మహిళలకు ప్రత్యేక యంత్రం ఏర్పాటుతో పూల వర్షం రూపంగా ఘణస్వాగతం పలికారు. ఉప ఎంపిపి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ సిరి సంపదలు కలుగుతాయని,దేవతలు సంతోషిస్తారణి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప ఎంపిపి లక్ష్మణ్ గౌడ్,,ప్రైవేట్ ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు వెంకట్ సాయి,ధర్మ జాగరణ ప్రముఖ్ అనిల్,రంజిత్ సింగ్,చందు,రమేష్, వరుణ్,మోహన్,కెంపుల శ్రీనివాస్, నిఖిల్ తదితరులు పాల్గొన్నరు.





# బీజేపీ సభ్యత్వ నమోదుపై సమీక్ష

**తుక్కుగుడ : అక్టోబర్ 09(డైలీ రిపోర్ట్):** తుక్కుగూడ మున్సిపాలిటీలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బి. పాపయ్య గౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి తుక్కుగూడ ఎస్ ఎన్ హెూటల్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్బంగా పాపయ్య గౌడ్ మాట్లాడుతు మున్సిపాలిటీలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలనీ సమాజంలోని అన్ని సామజిక వర్గాలను బీజేపీలోనికి తీసుకొని రావాలని, 18 సం. లు నిండిన యువతీ యువకులకు కూడా సభ్యత్వం ఇవ్వాలని, మహిళలను కూడా అధిక సంఖ్యలో పార్టీలోకి తీసుకోవాలని అన్నారు ఈ సందర్బంగా తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ హేమలత రాజు గౌడ్ పాపయ్య గౌడ్ నీ శాలువాతో సన్మానించారు. మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, తుక్కుగూడ మునిసిపల్ కౌన్సిలర్ రాజమోని రాజు, కటికల ఆంజనేయులు, తలారీ శ్రీనివాస్,బీజేపీ యువ మోర్చా నాయకులు జే. మాధవ రెడ్డి మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణా గౌడ్, బిజెవైఎమ్ మునిసిపల్ అధ్యక్షులు బి. రాకేష్ గౌడ్,, దళిత మోర్చా మున్సిపాలిటీ అధ్యక్షులు నార్లకంటి బాలరాజ్, ఎడ్ల శ్రీశైలం, నార్లకంటి శ్రీకాంత్, మల్లెపు నర్సింగ్ రావు, తలారి దయానంద్, చిలుక కృష్ణా, విజయ్,శాపురం ప్రశాంత్, యాదయ్య, కె.ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ ఫామిలీ భీమ్ భరత్



శంకర్పల్లి అక్టోబర్ 09: (డైలీ రిపోర్ట్): తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా మాజీ మంత్రి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్టం మహేందర్రెడ్డిని నియమిస్తున్నట్లు అక్టోబర్ 4న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించి ఉత్తర్వులను కూడా జారీ చేసింది. దీంతో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి బుధవారం ఉదయం శాసన మండలి లోని తన ఛాంబర్ లో చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్ మరియు వారితో పాటుగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, శంకర్పల్లి కౌన్సిలర్స్ శ్రీనాథ్ గౌడ్, లావణ్య శ్రీనివాస్ నాయకులు మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న లక్ష్మీ రాజేశ్వర్ గౌడ్ దంపతులు



**శంకర్పల్లి అక్టోబర్ 09:(డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి గ్రామంలో హనుమాన్ మందిరంలో దుర్గ మాత పూజా కార్యక్రమం చేయడం జరిగింది పూజ చేసిన దంపతులు సుధా గోని లక్ష్మీ రాజేశ్వరి గౌడ్ పూజ చేసి భక్తులకు లక్ష్మీ దేవత అవతారం అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది మాలద్దారించిన దుర్గామాత దీక్ష భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని భక్తులందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్

## వార్ 2 సెట్ లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!



దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.

తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్క ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.



## ఆ క్రెడిట్ అంతా హీరోలకేనా.. హీరోయిన్లకు ఇవ్వరా: మాళవిక మోహన్

కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సినిమా పరిశ్రమలో హీరోల ఆధిపత్యమే ఎక్కువగా ఉంటుందని చాలామంది హీరోయిన్‌లు లేవనెత్తారు. తాజాగా నటి మాళవిక మోహన్ ఇదే గోడును వ్యక్తం చేశారు. ఈ కేరళ బ్యూటీ కోలీవుడ్‌లో పేట చిత్రం ద్వారా అక్కడ ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రజనీకాంత్ హీరోగా నటించిన ఆ చిత్రంలో శశికుమార్‌కు భార్యగా నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తరువాత ఈమెకు నటుడు విజయ్ హీరోగా నటించిన 'మాస్టర్' చిత్రంలో కథానాయకిగా నటించే అవకాశం వరించింది. అందులో ఈమె పాత్ర పరిధి తక్కువే అయినా చిత్రం హిట్ కావడంతో అందులో తానూ భాగం పంచుకున్నారు. ఆ తరువాత ధనుష్‌కు జంటగా నటించిన 'మారన్' తదితర చిత్రాల్లో నటించారు. తాజాగా విక్రమ్ కథానాయకుడిగా నటించిన 'తంగలాన్' చిత్రంలో ప్రత్యేక పాత్రను పోషించి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు నటుడు కార్తీకి జంటగా 'సర్దార్%-%2' చిత్రంలో నటిస్తున్నారు. అదే విధంగా తెలుగులో ప్రభాస్‌కు జంటగా 'ది రాజాసాబ్' చిత్రంలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. దీంతో మాళవిక మోహన్ పాన్ ఇండియా నటిగా ముద్ర వేసుకుంటున్నారు. ఇకపోతే ఇటీవల ఈమె ఒక భేటీలో చిత్ర పరిశ్రమలో హీరోయిన్ల పరిస్థితిని ఏకరువు పెట్టారు. ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో హీరోలతో పోలిస్తే హీరోయిన్లకు ప్రాముఖ్యతనివ్వడం లేదనన్నారు. ఒక చిత్రం వసూళ్ల పరంగానూ విమర్శల పరంగానూ మంచి విజయాన్ని సాధిస్తే ఆ క్రెడిట్ అవార్డులు హీరోలే పొందుతున్నారన్నారు. హీరోయిన్లు మాత్రం ఎక్కువగా గుర్తింపు రావడం లేదని వాపోయారు. అదే చిత్రం అపజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్ దురదృష్టవంతురాలు అని ముద్ర వేస్తున్నారన్నారు.



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హీరోయిన్ చిత్ర శుక్లా

టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా చిత్రా శుక్లా ఇండోర్ కు చెందిన అమ్మాయి. 2014 నుంచి ఈ బ్యూటీ సినిమాలు చేస్తూ వస్తోంది. బ్యాగ్రౌండ్ డాన్సర్ గా కెరీర్ ని మొదలు పెట్టిన ఈ హీరోయిన్ 2017లో రిలీజ్ అయిన 'మా అబ్బాయి' అనే తెలుగు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది.

## మొదలైన తలపతి విజయ్ ఆఖరి చిత్రం



మిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్నచిత్రం 'తలపతి 69' ఈ చిత్రంలో తలపతి విజయ్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ దర్శకుడు హెచ్ వినోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పట్ల అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనడం విశేషం. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా కనిపించనుంది. అలాగే మలయాళ సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన మమతా బాయిజు కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటులు ప్రకాష్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు బాలీవుడ్ స్టార్ బాబీ డియోల్ వంటి సీనియర్ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. విజయ్ మరియు అనిరుధ్ కాంబినేషన్ గతంలో పలు విజయాలను అందించినందున, ఈసారి మళ్లీ మాజిక్ చేసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'తలపతి 69' చిత్రం పూజా కార్యక్రమం గ్రాండ్‌గా జరగగా, ఇందులో విజయ్, హెచ్ వినోత్ మరియు మిగతా తారాగణం హాజరయ్యారు. ఈ చిత్రం విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. విజయ్ అభిమానులకు ఈ చిత్రం పండగలాంటిదిగా భావిస్తారు, మరియు ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని నమ్మకంగా భావిస్తున్నారు.



## పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే?

రామ్‌కార్తీక్, కశ్వి జంటగా నటిస్తున్న చిత్రం 'వీక్షణం'. మనోజ్ పల్లేటి దర్శకుడు. పి.పద్మనాభరెడ్డి, అశోక్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ చేతుల మీదుగా ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. చిత్ర యూనిట్‌కి భరద్వాజ్ శుభాకాంక్షలు అందించారు. పక్కోడి జీవితంలోకి తొంగి చూస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో తెలిపే సినిమా ఇదని దర్శకుడు చెప్పారు. అందరికీ గుర్తింపు తెచ్చే సినిమా ఇదని హీరో రామ్‌కార్తీక్ నమ్మకంగా చెప్పారు. ఇంకా చిత్రయూనిట్ మొత్తం మాట్లాడారు.



## మెన్షన్ హౌస్ మల్లేష్

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రధారులుగా, బాల సతీశ్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మిస్తున్న చిత్రానికి 'మెన్షన్ హౌస్ మల్లేష్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని దర్శకుడు శైలేష్ కొలను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. హీరో శ్రీనాథ్ మాగంటి వైట్ అండ్ వైట్‌లో బ్లాక్ షేడ్స్‌తో.. కింగ్ ఛైర్స్‌లో కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తూ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇంకా గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల, రాజేష్, మురళీధర్‌గౌడ్, రాజ్‌కుమార్ కసిరెడ్డిలను కూడా ఈ పోస్టర్‌లో చూడొచ్చు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707